# ప్రకటనసుందరి

'వరుడు కావలెను. కుల మత జాతి విచక్షణలేని హిందూ కన్యకు ఇరవై మూడేళ్లు మించని వరుడు కావలెను. కన్య చక్కని రూపసి. విద్యావంతురాలు. మంచి ఆస్తి. వివరములకు...'

ప్రకటన చదివిన కోటేశ్వరరావు ఫక్కున నవ్వాడు. కొంటెగా అందరికీ చూపిస్తూ, 'ఉద్యోగాలు దొరక్కపోతేమాను! దీని కన్నా పడెయ్యండర్రా అప్లికేషను' అన్నాడు.

క్లబ్బు క్లబ్బంతా గొల్లుమంది.

'ఇంతకూ ఆ ప్రకటన సుందరిదే కులమో? కట్టుబాట్లూ సంప్రదాయాల్లో బతికేవాళ్ళం- ఎలా సాధ్యం?' ఫణిశాస్త్రి వ్యాఖ్యానించాడు.

ఎవరూ వినిపించుకొన్నట్టు లేదు.

నలుగురూ ప్రకటనమీదికి దాడితీసి చెణుకులు విసరడం మొదలుపెట్టారు.

ఇంతలో అప్పాజీరావు టిప్‌టాప్‌గా తయారైవచ్చి గుమ్మంలో కడుగుపెట్టాడు.

అందరి కళ్లు అతనివైపు తిరిగాయి-

'ఇంకేం? అప్పాజీకి అన్నీ అర్హతలూ ఉన్నయ్!

అప్లికేషన్ రాసి పడేస్తేచాలు, రెక్కలు కట్టుకు వచ్చి వాల్తుంది' అన్నాడు రామకృష్ణ.

'ఏమిటో ఉద్యోగం!' అన్నాడు ఆత్రంగా.

ఆ ఉద్యోగార్హత తనలోనే చూచిన క్లబ్బు విరగబడి నవ్వింది మళ్ళీ.

కోటేశ్వర్రావు సాక్షీగా, 'అబ్బె! ఏమంత పెద్ద ఉద్యోగం కాదురా! బోలెడంత జీతం! హాయిగా కాలుమీద కాలేసుకూర్చోవచ్చు. ఏటొచ్చీ ఇది ఆడవాళ్ల దగ్గర చేసే వుద్యోగంరా' అన్నాడు.

అప్పాజీరావు కోటేశ్వర్రావు హాస్యమాడుతున్నాడని ఊరుకొన్నాడు. ఫణిశాస్త్రి పేపరు లాక్కొని ప్రకటన ముందు పడేశాడు. 'ఓహో! ఇదా? మంచి ఉద్యోగమే!' అన్నాడు ఉప్పొంగిపోతూ.

క్లబ్బు నిరాశాజనకంగా నిశ్శబ్దం వహించింది.

'తప్పకుండా అప్లికేషన్ వేస్తాను. దీని అంతేమిటో చూడాలి' అన్నాడు నిర్లిప్తంగా.

అప్పాజీ అంత తేలిగ్గా లొంగిపోతాడనుకోలేదు. కొంతసేపు ఏడిపిద్దామనుకొన్న క్లబ్బుకి ఆఘాతం తగిలి, నోరుమూసుకొంది. ఆశ్చర్యంతో వాపోయింది.

ఈ ప్రకటన సుందరిని నా కంటగడదామనుకొంటున్నారు కాబోలు' అన్నట్టు చూశాడు అందరి ముఖాలకేసి.

## 'రమణశ్రీ'

దీపాలు వెలిగాయి. తనలో కొత్తసమస్య మొలిచింది. క్లబ్బు వేళాకోళమాడినా అదే నిజమయ్యేలావుంది తనపట్ల. తన ఆవేదన వ్యక్తమయ్యే ప్రదేశంకోసం క్లబ్బుని కుబుసం విడిచినట్టు విడిచి బయల్దేరాడు ప్రియురాలిని ఊహాలోకాల్లో రంగురంగుల తెరల వెనక గవేషిస్తూ.

పోనీ క్లబ్బువాళ్ళన్నట్టు తమాషాకప్లికేషన్ పడేసి చూస్తే? ఏం జరుగుతుంది? జరగబోయే పరిణామాల్ని లీలగా అనుభవిస్తున్నాడు. ఈ అంతర్నాటకరంగంలో చిన్న పాత్ర వహిస్తే...చిత్రంగా వుంటుంది! నిజంగా ఆ అమ్మాయి తన్ని వరించినవాడు అందరి మొహాలు మాడిపోయి, ఈర్ష్యాద్వేషాల్తో రగుల్కొంటాయి. ఫలాఫలాల్తో నిమిత్తంలేకుండా కొత్త కొత్త అనుభూతి పొందవచ్చు; పరిచయం పొందవచ్చు!

ఎలాంటివాళ్ళు యిలాంటి ప్రకటన చేస్తారు? ఎందుకు చేస్తారు? ఇందులో వంచనకు తావేమైనా వుందా? అందంలేనివాళ్ళు ఆదరాలేనివాళ్ళు ఇలాంటి ప్రకటన చెయ్యొచ్చు!

ఈ సారికా కన్య కోరితే ఎంతమంది రాకపోయ్యారు? ఇందులో వాళ్ళేమాత్రం మోసం తలపెట్టినా తను నగుబాటుపాలు కావల్సివస్తుంది!

గదికివచ్చి ఆలోచనల్లో మునిగిపోయాడు. ఆ మరుగులో ప్రకటన సుందరి రూపశ్రీ రేఖామాత్రంగా నీడవడుతూ చెరిగిపోతోంది.

తల్లీదండ్రీలేని తనకి స్వేచ్ఛాస్వాతంత్ర్యం రెండూ ఉన్నాయి. ఐతే, మేనమామ చేతిలో డబ్బు చిక్కనందువల్ల తన ఆటలు బాగా సాగవు. అదే అతని దిగులు. ఇప్పుడైనా నీ ఆస్తెంతని అడిగితే మావ మేపాలు లెక్కబెట్టాల్సి వస్తుంది.

ఆ రాత్రి భావప్రకంపనల్లో ఏదో ప్రణయసందేశం పోష్టుమేన్ ద్వారా వెళ్ళింది. నాలుగురోజులకి సమాధానం నిదానంగా వచ్చింది. అల్లిబిల్లిగా అల్లుకొన్న అక్షరాల్లో భావసౌందర్యాన్ని విడదీసుకొని చదువుకొని మురిసిపోయాడు. తన స్వరూప స్వభావాల్ని రేఖామూలకంగానే గ్రహించిన తదీయసుందరి అపూర్వవిజ్ఞానానికి అప్పాజీ ఉప్పొంగిపోయాడు — 'ఈ స్వయంవరం గర్వానికి కారణభూతమైందికాదు! ప్రకటన పూర్వకమైన వరాన్వేషణ తప్పుగా భావిస్తే మేం చేసేదిలేదు. అన్నింటికీ విశాల హృదయం కావాలి! ఆకతాయితనంగా వంచన దృష్టిలో వచ్చేవాళ్ళకి తగిన సమాధానం దొరక్కపోదు. మీ మనోగత మెలావున్నా మీరు ఉత్తరంతోనే ఆకర్షించారు. మీ పరిచయభాగ్యంకోసం ఎదురు చూస్తున్నాము—'

అప్పాజీరావుకి ముఖ్యమైనదంతా ఇదే! అతనిలో అహం పటాపంచలైంది.

అప్పాజీరావు వివాహ వ్యవహారంలో కలగజేసుకొన్నవాళ్లు పరాభూతులై తగిన సమాధానం దొరక్క తిరిగిపోయారు!

* * *

స్వయంవర ముహూర్తానికి అప్పాజీ



లంబాడీలు

—ఫొటో: వి. కేశవశర్మ,

రావు అన్ని హంగుల్తో బయల్దేరాడు. చిరునామా ప్రకారం ఆ యింటి ముందు ఆగాడు ముందు చిన్న గేటు. రకరకాల పూలమొక్కల్తో అలిబిల్లి తీగల్తో అందముగా కనిపిస్తూన్న ముందర—ఆకర్షణీయముగా రేడియో స్టేషన్‌లో కట్టిన కట్టడం. ఇంత చక్కని భవనంలో మరెంత చక్కని అందాలరాణి నివసిస్తుందో? ఆ అందాలరాణి ప్రత్యేకమై కోరిన వరమిస్తేచాలు!

గేటుదాటి లోపలికి దారితీశాడు ముసలి నౌకరు కునికిపాటు పడుతున్నాడు

ఎవరికోసం? అన్నటు తలెగరవేశాడు.

'ఈ యింట్లో ఎవరు?'

'అమ్మాయిగారూ, అమ్మగారూ ఉన్నారండి! ఎవరుగావాలి?' అన్నాడు. 'అమ్మాయిగారి కోసమే ఐవుంటుంది!' అని చిరునవ్వు చిందాడు.

అమ్మాయిగారికి మగస్నేహితులు కూడా వున్నారన్నమాట. ఇందులో ఐతే వంచనాత్మకమైన దృక్పథం వుంటె తనకెంత ఆగాధంగం! వేలుగుర్లో నగుబాటు!

'లోపల హాల్లో కూచోండి బాబూ! త్వరలోనే వస్తారు. అప్పాజీరావు హాల్లో కూచున్నాడు సోఫామీద హాలంతా తీర్చి దిద్దివుంది. నిలువుటద్దాలు, ఫొటోలు పటాల్లో నీపలీనుతూ కళ కళలాడుతూ నిశ్చలంగా వుంది గడియారం టిక్కులు, హృదయ నిర్వనం తప్పించి, ఎలాంటి శబ్దమూలేని హాల్లో ఏదో మాధుర్యం తరంగముయంగా తురంగలిపోంది. ప్రతీగస్తువు జాగ్రత్తగా పాలిష్ చేయబడి, నీటపడుతూ ఉన్నత శ్రేణికి చెంది పనితనానికి పెట్టింది పేరుగా నిలిచివుంది

అప్పాజీలో భావతరంగాల ఘోష మధుర తరంగా శృంగార సెకతాలమీద జాగుతూ కేగుతూ సాగుతున్నది.

ఇంతలో ఎవరో వయసుమీద పడుతోన్న స్త్రీ నిశ్శబ్దాన్ని చీలుస్తూ అప్పాజీని పలకరించింది—

ప్రకటించి రప్పించినందుకు క్షమాపణ కోరుతూ, 'ఎవరూ ఆసరాలేక చివరి కిలా చేయాల్సి వచ్చింది. దీనికి అనేకమంది రకరకాల అపోహలుపోతారు. లోకం తీరే అంత' అంది.

ఈ క్షమాపణెందుకో అప్పాజీలో కొత్త ఆవేశాన్ని రగిలించింది.

'దానికేంలెండి! అదేమంత క్షమాపణ కోరాల్సింది కాదు ఇలాంటి ప్రకటనలు ఈ కాలానికేం కొత్తగాదు! అందులో అసహాయస్థితిలో మీరు చేశారంటే అందులో తప్పేముంది? తప్పేదేముంది?'— అన్నాడు సహజధోరణిలో

'మనసులో మాట దాచుకోకండా అన్నారు. అదే పదివేలు' అని ఉత్సాహం కనిపిస్తూ, 'అనేకమంది ఈ సమ్మం ఎక్కువాళ్ళకి దుర్బోధలు చెసి కొరగానుండా చేశారు. అలాంటి శత్రుత్వంతో జీవించేవాళ్ళెంతకాలం నిలుస్తారు? ఎవళ్ళైపాపం వాళ్ళది' అని ముఖం ముడుచుకొంది.

ఐతే తనకెవరూ అభిప్రాయపూర్వకంగా దుర్బోధ చేయలేదేం? వాళ్ళ దృష్టిపథం నించి తప్పించుకొని వచ్చాడన్నమాట!— ఐతే ఇందులో అంతర్యమేమిటో ఊహించుకో లేక పోయ్యాడు.

# ★ ప్రకటన సుందరి ★

'అమ్మాయి స్నానం చేస్తోంది!...... ఈపాటికయిపోయేవుంటుంది. పంపిస్తా వుండండి' అంటూ ఆవిడ లోపలకెళ్లిపోయింది.

'అమ్మయ్యా' అంటూ నిట్టూర్చాడు.

కదలికలో ఏవో మెరుపుతరంగాలు గోచరించాలి. చూపులో నిత్య నూతనత్వం స్ఫురించాలి' పెదవులో తియ్యని ఊహలు ధారపోసే రూపశ్రీ ప్రత్యక్షంకావాలి! వాక్కులో రసవత్తరమైన భావమాధుర్యాన్ని ఆస్వాదించాలి!

ప్రకటన సుందరి ప్రత్యక్షమైంది!

అభివాదన పురస్సరంగా పలకరించింది.

పూర్వోత్తరాల మేలుకలయిక ఆమెలో ఫేషన్. ఏదో అనుభూతికోసం తహతహలాడే వయసు-ఇరవయ్యేళ్లకు మించని సౌందర్యం-మంచులో విడి సూర్యకిరణాలకి మిలమిల మెరుస్తోన్న బిందువులాంటి లావణ్యం-ప్రభాతోదయంలో అరుణరాగ రంజితమైన నీలాకాశం రంగు షిఫాన్ చీర, అరటాకు పచ్చని వెల్వెటు జాకెటు - వీటితో అంద చందాలకి ఫేషన్లకీ లోటు లేదనిపించింది.

మీరేం చదువుతున్నారు? ఎక్కడ?

ఏ గ్రూపు? టెక్నికల్ కోర్సు ఎందుకు చదవలేదు? ఇలాంటె పూర్వాపర ప్రశ్నలన్నీ ఐనాక, 'మరేమనుకోక మీ కులమేమిటో చెపుతారా? ఊరికే తెలుసుకోవాలనే కోర్కె తప్ప మరేం కాదనుకోండి! మీరు మరోలా భావిస్తే నేనేం మాట్లాడను' అంది చిన్నగా చిరునవ్వునవ్వుతూ. అప్పాజీరావుకి ఈ ప్రశ్నతో ఎత్తిపాడుద్దామనిపించింది. 'కులప్రసక్తి లేని మీ ప్రకటన వ్యక్తిగతంగా ఎందుకొక్కవల్సి వచ్చిందో నాకర్థం గావడంలేదు. ఐతే మీ కులమేమిటో ముందుచెప్పి తర్వాత నన్నడగండి' అన్నాడు తీవిగా.

'మాకులం ఆదిలో ఎఱుకల కులం మాతండ్రి పాముచర్మాలతో వ్యాపారం చేసి బాగా గడించాడు. పందుల్ని, అడవిపందుల్ని కూడా కొని అమ్మేవాడు. మా అదృష్టం బాగుండి, ఈ నాటికింత ఐశ్వర్యం నిలిచింది. ఇందులో ఏమీ దాపరికం లేదు.'

'మేం అరుంధతీయులం - అంటే తెలిసిందనుకొంటా'

'తెలియకేం? ఆ మాత్రందానికే అంత దాచుకోవాలా? ఎవరైనా ఏది ఎలా ఐనా, నా ఆదర్శాలకీ, అభిరుచులకీ ప్రతినిధులుగా నిలబడ్డారు. మీ వెనక ముందెవరైనా ఉంటే వారితో సంప్రదించండి! లేకపోతే ఏ చిక్కు లేదు.'

'మా మేనమామొకడున్నాడు. నా ఆస్తి కీలకమంతా ఆయన చేతిలో ఉంది. కానీ రావాలంటే ఆయన ద్వారా రావాలి! ఆయనో పెద్ద కమతందారు! ఆయన చెప్పినట్లు వినకపోతే ఆస్తి దక్కనివ్వనంటాడు. ఆయన కనిపెంచుతోన్న కుంటిపిల్లను చేసుకోకపోతే మోక్షం లేదంటాడు! ఇంకెలా చెప్పండి! ఆస్తి నన్నా వదులుకోవాలి! కుంటిపిల్ల నన్నా పెళ్లాడాలి!'

'భలే చిక్కే తెచ్చిపెట్టారే! ఏదో ఉపాయాన ఆ డబ్బు కాస్తా చిక్కబట్టుకొని గట్టున పడండే మీకు ముక్తిలేదు. మీరూ మీయిష్టం - మధ్యనాయ నేమిటి?'

అప్పాజీ నెమ్మదిగా సోఫాలోనించి లేచాడు. పోతే పోయింది. మన దగ్గరున్న డబ్బు చాల్లెండి అంటుందని ఆశించాడు. డబ్బు దగ్గిర గట్టి మనిషే!

'ఐతే నాకు తెలియక అడుగుతా' ఈ స్వయంవరానికింత వరకూ ఎవరూ రాలేదా"'

'రాకేం? నాకులం పేరు వినగానే, ముడుముకు పోయేవారు. అలాంటె వాళ్లంటే నాకసహ్యం. ఐనా ఎవరూ నా హృదయానికి నచ్చలేదు. ఇంతకూ ఘటన పేది ఉండాలిగా' —

'మర్చిపోయాను. మీ పేరు?

'తంగమణి'

సెలవుతీసుకొని బయల్దేరాడు. ఆపూటకు ఉండమని మాట వరసకైనా అంటారేమో అని చూశాడు! కాని అంతమాట అన్న పాపాన పోందే ఎవరూనూ!

* * *

'ఇంతేనా? ఇంకేమన్నా వుందా? అన్నాడు రామకృష్ణ.

'అంతకంటె మరేముంది? ముందు డబ్బు చేజిక్కించుకోమని సలహా యిచ్చింది. డబ్బుదగ్గర చాలా గట్టి-అది నేను మొదటి పరిచయంలో కనిపెట్టింది'

'తొలి సలహాయేనా చాలా బాగా యిచ్చింది. ఔనుమరి ఆవిడ డబ్బు మీద పడితే, త్వరగా కరిగిపోవడం మొదలు పెడతాయని' —

'సరే! ఇప్పుడు నన్నేం చేయమంటావు?' — 'వెంటనే మీ మేనమామ, ఇంట్లో మకాం వేసి, నమ్మించి బతిమాలి బామాలి చేజిక్కించుకో' — అంతే!


ఓం తత్ సత్



కే. టి. కృష్ణమూర్తి ఆచ్చారిగారి

"మేల్‌మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతిగాంచిన మేహ, కుష్టురోగ నివారిణి భయంకరమైన మేహవ్యాధివల్ల కష్టపడు వారలకు పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి మేహరోగ నివారణ నూనె, లేహ్యము

నల్లమేహ, ఎఱ్ఱమేహ, పొడలు, మేహరణములు, తిమ్మర్లు, మతిమాంద్యము, కుష్ఠములు, పిత్తకారికము, సూతక వ్యాధులు, వాతము, గుల్మము, తెలుపు, ఉష్ణం, గ్రంధి, కాళ్లచేతులు మంటలు, రక్తబలహీనం, గజ్జి, దురద, వీర్యనష్టం, మూలవ్యాధి, మలబద్ధకము మొదలైన అన్ని విధముల దుర్‌పేరు వ్యాధులను అతి సులభముగా పోగొట్టును.

40 రోజులు (1 మండలము) నూనె. లేహ్యము 6-0-0 తపాల్ ఖర్చు వేఱు వివరములకు లేబ్లాగులో చూడవచ్చును.

K. T. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు, 5/22, మేల్‌మాయిల్ పోస్టు (N. A. Dt.)

ఆమాట విని అప్పాజీరావు మేనమామ ఊరు పరుగెత్తాడు ప్రణాళిక ఆలోచిస్తూ.

* * *

'వాడొచ్చాడు మామయ్యా—' అంటూ తల్లి సుబ్బమ్మ చెవిలో ఊదింది కుంటిపిల్ల. తెచ్చి యిచ్చిన రిబ్బన్లు, జాకెట్టు గుడ్డలూ, జడకుచ్చులూ రకరకాలు చూపించింది.

'ఇప్పట్నుంచీ మచ్చిక చేసుకొంటున్నాడే మామయ్య నిన్ను' అని సుబ్బమ్మ మేలమాడింది అల్లుణ్ణి చూసుకొని మురిసిపోయింది. 'నన్నే చేసుకుంటానన్నాడు గాదే?'

'ఎందుకు చేసుకోడూ? డబ్బంతా నాన్న చేతిలో చిక్కడి ఉండగా' అంది గడుసుదనంగా

'నాకా ఆలోచనే లేదుసుమా!' అంటూ తెల్లబోయింది సుబ్బమ్మ. మురిసిపోతున్న కూతుర్ని వెంటబెట్టుకొని వసారాలోకొచ్చి అప్పాజీరావుని పలకరించింది


'ఏరా అప్పయ్యా! పెద్దోడివేనావు. చదువులు చదివి పెద్ద వుద్యోగాలు చేయబోతావు. అలాంటప్పుడు మాలాంటోళ్ళం గేపకం ఉంటాం' కూతుర్ని ముందుకు తోస్తూ అంది 'నూకాలా! దీని బతుకంతా నీ చేతుల్లో వుంది! నీళ్లల్లో ముంచినా పాలల్లో ముంచినా నీదే బరువు బారం'

'అదేవిటత్తా! అలా గంటావూ? నాకు మీరు తప్పించి మరెవరున్నారూ?' అప్పాజీ ఈ చిన్న మాటల్లో చాలావరకు తప్పించుకొన్నాడు. నూకాల్ని తను పెళ్ళి చేసుకోకపోతే మరెవరని వాపోయాడు. అప్పాజీ కంఠంలో గాద్గదికతని, కళ్ళలో తిరుగుతోన్న కన్నీళ్ళని చూసి సుబ్బమ్మ కరిగిపోయింది.

'ఆరు మూడయినా, మూడు ఆరయినా, నూకాల్ని చేసుకుంటాను. పాపం దాని బతుక్కి కాలొక్కటి లోపించింది గాని ఏంలోటు! నాకున్న ఆస్తి చాలు-ఇంకో చిన్నవాణ్ణి చితకవాణ్ణి కాదు బరువూ బాధ్యత భరించగల శక్తి వుంది! ఎక్కడో నా ఉద్యోగం చేసుకొంటూ నూకాల్ని పోషించుకోలేకపోను! ఎంతకాలం ఎదిగిన పిల్లని ఇంట్లో పెట్టుకొని మీరుమాత్రం ముద్దుముచ్చట తీరకుండా కళ్ళు కాయలు కాపించుకొంటారు?'

సుబ్బమ్మకి అప్పాజీ ధోరణి చక్కగా నచ్చింది. ఎంతో బుద్ధిమంతుడయ్యాడనుకొంది! నూకాలమ్మకి కూడా సంతోషం మిన్నుముట్టింది. హృదయం పరవళ్ళు తొక్కింది చదువుకొన్న బావ, అందాన కందం-వయస్సుకి వయస్సూ-అన్నిటా అనుకూలమైన స్వాభావికతతో తనకంతకంటె మంచి మొగుడెక్కణ్ణుంచి వస్తాడు?-తన పొట్టికాలు చూసుకొని గతుక్కుమంది!

సుబ్బమ్మ వంటింట్లోకి దారితీసింది.



# ★ ప్రకటన సుందరి ★

అప్పాజిరావు పడక గదిలోకి దారి తీశాడు. వెన్నంటి కాళ్లీడ్చుకొంటూ వెళ్లింది నూకాలమ్మ.

'ఏం నూకా! నన్ను పెళ్లి చేసుకోవడం నీకిష్టమేనా?'

నూకాలు సిగుపడుతూ, 'అదేంటి బావా? నిన్ను గాకపోతే ఇంకెవర్నీ? అమ్మ చెప్పింది కదా! అలాగే నేనూ అనుకొంటున్నా. పాలముంచినా నీళ్లముంచినా నీదే భారం... ఇంతవరకూ నువ్వు చేసుకోవేమో అని భయపడి పోయాను'.

నూకాల్ని దగ్గరికి తీసుకోపోయాడు. వారించింది. అదే చాలనుకొని ఊరుకొన్నాడు-తనెంతో ప్రేమ ఉన్నట్టు నటించాలి! సిగ్గును చిందరవందర చేస్తూ తల్లిదండ్రులముందు అన్యోన్యత ప్రదర్శిస్తే వాళ్లకి తనమీద విశ్వాసం జనించి, తన పథకం పారుతుంది!

ఉన్న నాల్గురోజులూ వాళ్ళని నమ్మిస్తూ వీలువామూ కౌగిలాలు, ఇనపెట్టెలో నగలూ నాణాలు అనుపానులు అన్నీ సంగ్రహించుకొన్నాడు. పెళ్ళికి ముహూర్తం దగ్గరలోనే నిర్ణయించాడు. బ్యాంకులో వేసిన డబ్బు తన పేర మారుచేత మార్పించాడు. అంతా వారం రోజుల్లో పూర్తిచేసుకొని బయట పడాడు. అవతల ముహూర్తం ముంచుకొస్తోంది!

*　　*　　*

'ఏమిటీ హంగామా!'

అంది రంగమణి ఉచ్ఛ్వాసనిశ్వాసాల్లో నవ్వుల్లో నలుగుతూ.

అంతా సంగ్రహించుకొచ్చాను! ఈ నగల మూట జాగ్రత్త పెట్టు.'—అన్నాడు అప్పాజి.

'ఎంతయినా డబ్బుతో పని బ్యాంకులో దాచుకోలేక పోయారా?'

మూట విప్పి చూసింది. కాసుల పేరు, జిగినీ గొలుసు, చంద్రహారాలు మొత్తం ఏభయి అరవై కాసులకి తక్కువుండవు. రంగమణి కళ్లు రంగత్రర్ధంగాల్లా పొంగాయి ఇక దాచడం ఇష్టం లేక దాచినట్టు దాచింది. తనని బాగా హృదయంలో సన్నిహితమౌతోన్న వ్యక్తి విశ్వాస నిశ్వాసం ప్రవర్తించెయ్యడం పెద్ద ఆశ్చర్యమేవుంది?

'నాలో ఎలాంటి అనిశ్చలతా లేదు. భావగంభీరమైన హృదయ పంకేజంలో తీయని మధుతరంగం, తుమ్మెద ఝుంకారం విలిపిస్తున్న ఈ రేయి వెన్నెల పూతకి తళుకెక్కి కైపెక్కుస్తున్నది. ఈ మధుర యామినిలో నాగమ్యాన్ని చేరడానికి ఆటంకమేమిటి?' అనుకొన్నాడు. క్రమంగా గమ్యం సాధించాడు.

అలా ఎంతకాలం సౌఖ్యాన్వేషణలో ఉండిపోయాడో వారాలూ, వర్జ్యాలూ తిథులూ నక్షత్రాలు ఏమీ తెలిసి వచ్చినవి కావు!

'ఎంతకాలం ఇలా కూర్చుని తినడం? ఇదేం పురుష లక్షణం కాదు'

రంగమణి హితోపదేశానికి, అప్పాజీరావు నవ్వుతూ, నాలో బలహీనత చూశావుగా! ఒక్క క్షణం నిన్ను విడిచి వుండలేను! అలా వుంటే నే నేదో వేదనతో చావాల్సి వస్తుంది'—

రంగమణికి అప్పాజీ అంటే విసుగు పుట్టింది. ఆనాటి నించీ తప్పించుకు తిరగడం మొదలు పెట్టింది. రంగమణి విషయంలో అప్పాజీ జోక్యం లేదు! రాను రాను అతని ఆరోగ్యం క్షీణించడంతో ఆ విషయం పట్టించుకొనేవాడే లేకపొయ్యాడు.

'ఇదేం అన్యాయం?' అని వాపోయాడు.

'కర్మ పరిపాకం' అని రంగమణి నవ్వింది. 'నువ్వు తెచ్చిన డబ్బంతా ఐపోయింది! ఐనా నీమీద అభిమానంతో ఆలోచిస్తున్నాం! లేకపోతే ఈ పరికే...'

'ఆఁ' ఒక్కసారి స్తంభించిపోయాడు నరాల్లో రక్తం గడ్డకట్టుకొని ప్రవహించడం మానేసింది. ఏ కొండసానువుల్నించో కాలు జారిపడిపోతున్నాడు రేణువు రేణువులుగా చీలిపోతోన్న అతని జవసత్వాలు గాలిలో ఎగిరిపోతున్నాయి ఆస్తి..కన్ను మూసుకొని జపిస్తోంది ఏ మహోన్నత మన్యంలోనో!

'నా ఆస్తి నాకు పారెయ్యండి.'

గావు కేక వినిపించింది అతని కంఠంలో నించి' ఒకవికటాట్టహాసం ..భద్రఖాళీలో చనోజ్జ్వలగో చిఛ్ఛట...రంగమణిలో కనిపించింది...గడగడ వణికిపోయాడు.

నీ ఆస్తి ఏనాడో కరిగిపోయింది! ఎవరు నువ్వు? పీనుగుతో సమానం! ఇక్కణ్ణుంచి బయల్దేరి నీ బతుకు నువ్వు చూసుకో! నువ్వెవరు? నే నెవరు? నామెళ్ళో తాళిగట్టావా? నీ మేనమావబిడ్డ ననుకొన్నావా?

ఇంత మోసమా? యీ ప్రపంచం! ఛీ! నీపాపిష్టి మొహం చూడకూడదు! సకల పాపాలకు మాలిన్యాలకు నిలయమైన నీముఖం, నీ హృదయం ఇంత పాషాణంతో నిండిందని ఇప్పుడు తెలిసింది!

అన్యాయంగా కావల్సినవాళ్లని మోసం చేసి డబ్బంతా నీముఖాన పోసాను. నూకాలు నా ఉసురునపడి ఎంత దుఃఖిస్తోందో! కుంటు కుంటూ సాగిపోతున్న నూకాలు అవమానం పాలై ఏనూతిలోనో గోతిలోనో పడ్డానికి...అబ్బ! తలచుకొంటే చాలు... తనవంటి నింద బురద గుండెల్నిండా బాడి...

రంగమణి లోకం దద్దరిల్లేట్టు నవ్వుతోంది ఇంకా నవ్వుతోంది! ఆ నవ్వులోంచే మళ్ళి అపూర్వమైన ప్రకటన వెలువడింది కరుడు కావాలని, చిరునామా మారి...

అప్పాజీ చీకటిదారుల్లో పడి ఏ లోకాలకో పయనం సాగిస్తున్నాడు! ★


# ఋతుక్రమం ఆలస్యమైతే

విచారపడవద్దు. పేరొందిన దేవి పిల్సు వాడండి. ఇండియాలోను, విదేశాలలోను ఈ పిల్సు వాడిన వారు అయాచితంగా అనేక యోగ్యతా పత్రములను పంపియున్నారు. సూచనలు




"దేవిపిల్సు", ముఖ్యంగా ఆలస్యమైనా, క్రమంగా కాకపోయినా, బాధతో కూడిన, లేక ఆగిపోయిన బహిష్టు మరియు అమెనోరియా, డిస్‌మెనోరియా, ల్యూకోరియా మొదలైన అన్నిటికి దేవీపిల్సు బాగుగా గుణం ఇచ్చును ఖరీదు : పూర్తి కోర్సు 28 బిళ్ళలు రు 11/-సగం కోర్సు 14 మాత్రలు రు. 6-8-0 (వి పి. పి అదనం) ప్రతిచోటా దొరకును లేదా దిగువ అడ్రెసు నుండి తెప్పించుకొనండి.

సీను అండ్ కంపెనీ, 28 K. తాండవరాయ గ్రామణివీధి, తండయార్ పేట మద్రాసు - 21.

Advt. Permitted under G. O Ms No 1121, Health

స్థాపితము : 1920 సంగం.
సమస్త చర్మవ్యాధులకు, తెలుపు మచ్చలు మొదలైన వ్యాధులకు చికిత్సా నిపుణులు.
కేటలాగు, సలహా ఉచితము.
రెడ్డి & కో., (రిజిష్టర్డు)
గోపాలపురం. తూర్పుగోదావరి జిల్లా (వయా) రావులపాలెం.